

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-గండీడ్

మండలంలోని పెద్దవార్వాల్ గ్రామంలో ఆదివారం పిడుగుపాటుకు మృతి చెందిన కటికే బాలరాజ్ కుటుంబానికి గ్రామానికి చెందిన హెల్పింగ్ హాండ్ సభ్యులు బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం 5000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, రాజిరెడ్డి,కాశీనాథ్ రెడ్డి,శివాజీ, డీలర్ అంజయ్య గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకున్న పాఠశాలలు

• పువ్వులతో స్వాగతం పలికిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-జడ్చర్ల



కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు సోమవారం తెరుచుకున్నాయి. పాఠశాలల ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు రోజా పువ్వులను అందించి స్వాగతం పలికారు. గత పది రోజులుగా అధికారులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు.

ఆర్డీఎస్‌కు తుమ్మిళ ద్వారా మళ్లీ
పునర్‌జీవనం కల్పించాం

• గట్టు ఎత్తిపోతల పూర్తి అయితే గద్వాల వజ్రపుతునకమౌతుంది
• రాబోయే రోజుల్లో జోగులాంబ గద్వాల జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుంది
• ప్రజాప్రతినిధులు ,అధికారుల సహకారంతోనే ఇది సాకారమైంది
• జోగులాంబ గద్వాల జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన ప్రారంభోత్సవం
• రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు





నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆర్డీఎస్‌కు తుమ్మిళ ద్వారా మళ్లీ పునర్‌జీవనం కల్పించామని, గట్టు ఎత్తిపోతల పూర్తి అయితే గద్వాల వజ్రపుతునకమౌతుందని,తెలంగాణ రాష్ట్రం అనేక రంగాలలో దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో 52 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయ సముదాయ లోని సమావేశ మందిరంలో అధికారులతో జరిగిన సీఎం సమావేశంలో మాట్లాడుతూ అనంతరం ఐసీడీసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 70 ఏళ్లుగా దేశంలో స్థిరపడిన పెద్ద పెద్ద రాష్ట్రాలను సైతం అధిగమించి తెలంగాణ ముందుందన్నారు.ముఖ్యంగా తలసరి ఆదాయంలో, తలసరి విద్యుత్ వినియోగంలో, తాగునీరు, ఓడిఎఫ్ లాంటి అనేక రంగాలలో మొదటి స్థానంలో ఉందని తెలిపారు.తెచ్చుకున్న తెలంగాణ అనేక రంగాలల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు.ప్రత్యేకించి జోగులాంబ గద్వాల జిల్లా జిల్లాలో గట్టు ఎత్తిపోతల పథకం పూర్తి అయితే గద్వాల వజ్రపు తునక అవుతుందన్నారు. అలాగే చేజారిపోయిన ఆర్డీఎస్ తుమ్మిళ్ల పథకం ద్వారా తిరిగి సాధించుకున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో జోగులాంబ గద్వాల జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు.రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యంతో పాటు, ఆర్థికంగా వారిని అభివద్ధి చేయాలన్న సంకల్పంతో మానవీయ కోణంలో అనేక కొత్త కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.పేద ప్రజలు, వద్దులు ఇబ్బంది పడకుండా వారందరికీ కంటి చూపును ప్రసాదించాలన్న ఉద్దేశంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమమని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజల చెంతకే, వారి ముంగిటి కి వెళ్లి కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేశామని అన్నారు. ప్రజలు బాగుండాలని, వారి ఆయురారోగ్యాలు పెరగాలని, ఆర్థికంగా వారు అభివద్ధి సాధించాలనే ఉద్దేశంతోనే వీటన్నిటిని చేపట్టామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు ఇది దక్కుతుందని ,మరో 5,10 సంవత్సరాలు కష్టపడి పని చేస్తే మనల్ని ఎవరు దాటి ముందుకు వెళ్లలేరని ఆయన తెలిపారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రం ధాన్యం పండించడంలో దేశంలో ప్రథమ స్థానంలో ఉండేదని గుర్తుచేశారు. అలాంటిది ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని తెలిపారు.దేశవ్యాప్తంగా 94 లక్షల ఎకరాలలో ధాన్యం పండిస్తే తెలంగాణలోనే 56.40 లక్షల ఎకరాలలో వరి ధాన్యాన్ని పండించా మన్నారు. గద్వాలకు మెడికల్ కాలేజీ రాబోతున్నదని,గద్వాల, నారాయణపేట జిల్లాలో మెడికల్ కళాశాలలు వస్తాయని ఎవరూ ఊహించలేదని, ఇది ఈ ప్రాంత ప్రజలకు వరం లాంటిదని ,ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు 5 మెడికల్ కళాశాలలు రావడం సంతోష మని తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పరిశ్రమలు వంటి అనేక రంగాలలో తెలంగాణ ఎన్నో అవార్డులను సాధించిందని, ముఖ్యంగా ఐటీ రంగంలో 56 వేల కోట్ల ఐటి ఎగుమతులు ఉంటే,ప్రస్తుతం 2.47 లక్షల కోట్ల ఎగుమతులకు రాష్ట్రం ఎదిగిందని ఆయన వెల్లడ ించారు. రాష్ట్రంలో సమాహారంగా, సమ్మిళిత అభివృద్ధిని సాధిస్తున్నామని తెలిపారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 1600 కోట్లతో ఐడిఓసిలు నిర్మిస్తున్నా మని,ఇప్పటివరకు 20 ప్రారంభించు కొన్నా మని తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లాతో ఇది 21 కి చేరిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ ఆలీ, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్, రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకష్ణారావు, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, గద్వాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యేలు బండ్ల కష్ణమోహన్ రెడ్డి ,అలంపూర్ డాక్టర్ అబ్రహం, డాక్టర్ సి.లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, చిట్టెం రాంమోహన్ రెడ్డి,ఎమ్మెల్సీలు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి,జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.



కేసీఆర్ స్టడీ సెంటర్‌ను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సందర్శన

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గత తొమ్మిది సంవత్సరాల నుండి నడుపుతున్న కేసీఆర్ స్టడీ సెంటర్ ను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సందర్శించారు. స్టడీ సెంటర్ లో వున్న పుస్తకాలు, వసతులను సిఎం కలియతిరిగి చూశారు.జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి కుర్చీలో కూర్చండబెట్టి, పూల బోకె అందించి శుభాభినందనలు తెలిపిన సీఎం కేసీఆర్. కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న సీఎం కేసీఆర్.









బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ను సీఎం కేసీఆర్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. . సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే బండ్ల కష్ణమోహన్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడి వర్ధంతి సందర్భంగా భీముడి ఫోటోకు సీఎం కేసీఆర్ ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యర్శికి శాంతి కుమారి, మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కలెక్టర్ వల్లూరు క్రాంతి, డీజీపీ అంజన్ కుమార్, ఎస్పీ సజన, ఏంపీ మన్నె శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు బండ్ల కష్ణమోహన్ రెడ్డి, అబ్రహం, లక్ష్మారెడ్డి, అల వెంకటేశ్వర రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, చిట్టెం రామ్ మోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్,రాజేందర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, జడ్పీ ఛైర్మెన్ సరిత, ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, కూచకుల్ల దామోదర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

చేతి వృత్తి కులాలకు లక్ష రూపాయల రుణం : ఎంపీపీ

నవ తెలంగాణ - మిడ్జిల్



గ్రామీణ ప్రాంతాలలో ఉన్న బీసీలలోని చేతి వృత్తి కులాల అందరికీ ప్రభుత్వం లక్ష రూపాయల సబ్సిడితో అందజేస్తుందని ఎంపీపీ సుదర్శన్ తెలి పారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీపీ ఛాంబర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం బీసిల్లోని చేతివృత్తి పనులు వారికి ఆసరాగా ఉండేందుకు కెసిఆర్ ప్రవేశపెట్టిన లక్షరూపాయల స్కీం ఈనెల 20 తేదీలోగా హర్హులైన లబ్దిదారులు దరఖస్తులు చేసుకోవాలని తెలిపారు.

ప్రభుత్వ బడులలో డిజిటల్ బోర్డు ద్వారా విద్యాబోధన

• డీఈఓ డాక్టర్ గోవిందరాజులు



నవతెలంగాణ- కందనూలు

మన ఊరు మన బడిలో భాగంగా మొదటి విడతలో సెలెక్ట్ అయినా 65 ఉన్నత పాఠశాలలకు ప్రతి పాఠశాలకు మూడు చొప్పున ఐదు లక్షల విలువ గల అధునాతనమైన టెక్నాలజీతో పని చేసే ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (డిజిటల్ బోర్డ్స్) రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేయడం జరిగింది. బోధనా అభ్యసన ప్రక్రియ ప్రభావంతంగా ఉండటం కోసం ప్రతి పాఠశాల నుండి ఇద్దరు ఉపాధ్యాయులకు వాటిని వినియోగించే విధానం గురించి గత రెండు రోజులుగా జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శిక్షణ ఇచ్చామని తెలిపారు.. ఇక్కడ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు వారి పాఠశాలలోని మిగతా ఉపాధ్యాయులకు డిజిటల్ బోర్డు ఉపయోగించే విధానం పై శిక్షణ ఇచ్చి విద్యార్థుల్లో తరగతికి తగిన అభ్యసన సామర్థ్యాలు సాధించే విధంగా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు తెలిపారు. ఈ ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ను ఒక కంప్యూటర్ గా, ఒక బోర్డుగా అన్ని రకాల ఆన్లైన్ రిపోర్టులు పంపించేందుకు ఉపయోగపడుతుందన్నారు. దీన్ని వివిధ రకాలుగా ఉపయోగించుకొని, విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు ప్రభుత్వ బడుల బలోపేతం తద్వారా విద్యార్థుల సంఖ్యను పెంచడం మొదలైన అంశాల గురించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఈ డిజిటల్ బోర్డు ఇన్స్టాలేషన్ వినియోగం తదితర విషయాల గురించి జిల్లా సెక్టోరియల్ అధికారి వెంకటయ్య గారిని 966840750 సంప్రదించగలరు. ఏ పాఠశాలలోనైనా ఇన్స్టాలేషన్ ప్రక్రియ పూర్తి కాకపోతే ఈనెల 20న నిర్వహించబోయే విద్యా దినోత్సవ నాటికి పూర్తి చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారులు నూరుద్దీన్, షర్ఫుద్దిన్, మురళీధర్ రెడ్డి, ఎల్ జి కంపెనీ ట్రైనర్ జగదీషన్, కోఆర్డినేటర్ వెంకటేష్ అండ్ టీం మరియు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కిటకిటలాడుతున్న మీసేవ కేంద్రాలు

• లక్ష సబ్సిడీ కోసం ఆఫీసులో చుట్టూ తిరుగుతున్న లబ్ధిదారులు
• రెవెన్యూ కార్యాలయం.



నవతెలంగాణ-బాలానగర్

ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు కులవృత్తుల కోసం బీసీ కులాలకు చెందిన వారికి కులవృత్తుల కోసం లక్ష రూపా యలు సబ్సిడీ ప్రకటించడంతో సోమవారం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ మీ సేవలో చుట్టూ తిరుగుతున్నారు. కులము ఆదాయం పాన్ కార్డ్. రేషన్ కార్డ్. బ్యాంకు పాస్ బుక్. కోసం కుల ఆదాయం సర్టిఫికెట్ కోసం మీసేవ వద్ద బారులు తీరిన బీసీ లబ్దిదారులు రెండవ శనివారం. ఆదివారం సెలవు రావడంతో సోమవారం రెవెన్యూ కార్యాలయం మీసేవ కేంద్రాలు పారాలు అమ్మే డబ్బాలు . పాస్ ఫోటో కోసం స్టూడియో ల స్టూడియోల వద్ద యువకులు పడిగాపులు పడుతున్నారు. అది ఇచ్చేది ఎంతోనో పోయేది ఎంతనో ఎవరికి తెలియదు లక్ష రూపాయల సబ్సిడీ వస్తుందని మీ సేవలో వద్ద తహసిల్దార్ కార్యాలయంలో జనం కిటకిటలాడుతున్నారు..

గోకారం చెరువు పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు కృషి చేస్తాం



నవ తెలంగాణ- వెల్దండ

ఉమ్మడి వెల్దండ మండల పరిధిలోని గోకారం చెరువు పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని నీటిపారుదల శాఖ ఎస్ ఈ వెంకటేశ్వర్ రావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖ అధికారులు ఈ ఈ యదస్ కుమార్ , డి ఈ జ్ఞానేశ్వర్ ఎ ఈ లు వాజిద్ , అరుణ సుభాషిణి, వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవి యాదవ్ తో కలిసి గోకారం చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా గోకారం చంద్రయన్ పల్లి గ్రామస్తులు చెరువులో తాత్కాలిక నీటి నిలువ కోసం కట్టను ఏర్పాటు చేయాలని కోరారు. నీటి పారుదల శాఖ అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం అందించి కట్ట ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు అవసరమైతే ఎం ఎల్ సి కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సొంత నిధులు వేచించి తాత్కాలిక కట్ట ఏర్పాటు కోసం కృషి చేస్తానని సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్, రాజు యాదవ్ , రామ్ కోటి పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా బోనాలు

నవతెలంగాణ -తెలకపల్లి

ఆచార సంప్రదాయాలు భక్తి భావం ద్వారా శాంతియుత జీవనం ఏర్పడుతుందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. సోమవారం బొడ్రాయి మహోత్సవంలో భాగంగా మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చేరుకుని బొడ్రాయి పునర్ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలు ప్రజలలో ఆధ్యాత్మిక భావంతో పాటు సహకారం పరోపకారం ఆచార సంప్రదాయాలు వెల్లి విరుస్తాయని తద్వారా గ్రామాలలో స్నేహ బంధాలు ఏర్పడి గ్రామ అభివృద్ధికి తోడ్పాటునందిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎటువంటి కులమత బేధాలు లేకుండా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బై కానీ శ్రీనివాస్ యాదవ్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు,ఎంపీపీ కొమ్ము మధు గ్రామ సర్పంచ్ అతినారపు విష్ణు సాగర్, రైతుబంధు మండల అధ్యక్షులు జి మాధవరెడ్డి , సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య , చన్న నరసింహ, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

తెలంగాణలో అత్యధిక క్రీడా ప్రాంగణాలు

• క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుంది
• ఆటలతో పాటు చదువుకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి
• తెలంగాణ రన్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్





నవతెలంగాణ- మహబూబ్ నగర్

క్రీడలకు తెలంగాణ అత్యధిక ప్రాధాన్యమిస్తుందని దేశంలోనే అత్యధిక క్రీడా ప్రాంగణాలు ఉన్న రాష్ట్రం మనది అని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. 16700 క్రీడా ప్రాంగణాలతో తెలంగాణ చరిత్ర సృష్టించిందని ఆయన తెలిపారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్టేడియం గ్రౌండ్స్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రన్ ను మంత్రి బెలూన్లు, పావురాలను ఎగురవేసి, జెండా ఊపి ప్రారంభించారు. రన్ స్టేడియం గ్రౌండ్స్ నుంచి కొత్త బస్టాండ్ మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు కొనసాగింది. విద్యార్థులు యువత పుర ప్రజలు పెద్ద ఎత్తున ఈ రన్ లో పాల్గొన్నారు. అంతకుముందు స్టేడియం గ్రౌండ్స్ లో మంత్రి మాట్లాడారు... మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఒకప్పుడు క్రీడా వసతులు ఏమాత్రం ఉండేవి కాదని... ఇప్పుడు స్టేడియం ఆవరణలో అద్భుతమైన ఇండోర్ స్టేడియం, ఏపీఎస్ కళాశాలలో మరో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. ప్రధాన స్టేడియంలో హాస్టల్ వసతి కల్పించి క్రీడాకారులకు అండగా నిలుస్తామన్నారు. ఆట పాటలతో పాటు విద్యార్థులు చదువులోనూ చక్కగా రాణించాలని సూచించారు. చదువుకుంటూనే భవిష్యత్తు ఉంటుందన్నారు. బాగా కష్టపడి చదువుకొని ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు అయి సొంత ఊరికి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఇంటర్ నుంచి ఓ ఐదేళ్ల పాటు కష్టపడితే చాలు జీవితంలో స్థిర పడతారని అన్నారు. ఇప్పుడు కష్టపడి చదవకపోతే భవిష్యత్తులో ఏదో చిన్నాచితక పని చేసి బతకాల్సి వస్తుందన్నారు. సెల్ ఫోన్ ను టైం పాస్ కోసం కాకుండా జ్ఞానాన్ని పెంచుకునేందుకు, అనుమానాల నివృత్తి కోసం మాత్రమే వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని ఇందుకు హన్వాడ స్కూల్ ఉదాహరణగా నిలుస్తుందన్నారు. ఒకప్పుడు పాడుబడిపోయిన హన్వాడ స్కూల్ చూసేందుకు ఢిల్లీ నుంచి ఓ బృందం వస్తున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ రవి నాయక్, డీఐజీ ఎల్ ఎస్ చౌహాన్, ఎస్పీ కె నరసింహ, అడిషనల్ ఎస్పీ రాములు, డీఎస్పీలు మహేష్, మధు, సిఐలు రాజేశ్వర్ గౌడ్, స్వామి, ప్రవీణ్, జిల్లా మరియు యువజన సంక్షేమ అధికారి శ్రీనివాస్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు శాంతన్న యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, బిగ్ బాస్ ఫేం విశ్వ, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

లక్షఆర్థికసహాయం కోసం దరఖాస్తులు..

• కులవృత్తులవారు.
• రుణము వచ్చేనా నిరాశ మిగిలినా...!





నవతెలంగాణ -అచ్చంపేట

తెలంగాణలో వెనుకబడిన వర్గాల్లోని కులవృత్తులు, చేతివృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న రూ.లక్ష ఆర్థిక సాయానికి సంబంధించిన ప్రక్రియ షురూ అయింది. దీనికి సంబంధించిన విధివిధానాలను రూపొందిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించడానికి వీలుగా అధికారులు ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించారు. గత కేబినేట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ వెనుకబడిన వర్గాల కులవృత్తిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వెబ్‌సైట్‌ను మంత్రి గంగుల మంగళవారం సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. మంగళవారం నుంచి ఈనెల 20 వరకు %https:// tso bmmsbc. cgg. gov. in వెబ్‌సైట్ ద్వారా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. సోమవారం వివిధ గ్రామాల బీసీ కుల వృత్తులు చేతివృత్తుల వారు దరఖాస్తులు చేసుకునేందుకు మీ సేవ కేంద్రాలలో, కులం ఆదాయము సర్టిఫికెట్లు తీసుకునేందుకు అచ్చంపేట తాసిల్దార్ కార్యాలయంలో కులవృత్తులు చేతివృత్తుల వారు రద్దీగా వచ్చారు. మరొక్క జిరాక్స్ సెంటర్లలో ప్రజలతో రద్దీగా కల్పించాయి. తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తుదారులు అధికంగా రావడంతో సౌకర్యాలు లేకపోవడంతో అనేక అవస్థలు పడ్డారు. లక్ష రుణం వచ్చేనా.. నిరాశ మిగికేనా...! దరఖాస్తుదారులు మాత్రం అవస్థలు పడుతున్నారు.

ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి

ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐ.డీ.ఓ.సీ. ప్రజావాణి సమావేశ మందిరంలో ఆయన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, దరఖాస్తుదారుల నుంచి వచ్చిన 60 ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శ్రావణ్ కుమార్, సీపీఓ వెంకటరమణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రన్ విజయవంతం

- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి/ వనపర్తి రూరల్ : దశబ్ది ఉత్సవాలలో భాగంగా "తెలంగాణ రన్" కార్యక్ర మాన్ని విజయవంతం చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు శాఖ, జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన "తెలంగాణ రన్" కార్యక్ర మాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమం వనపర్తి పట్టణం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి ఏకో పార్కు వరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగంగా శారీరక వ్యాయామం చేయడం ద్వారా శారీరక రుగ్మతలు తొలగిపోయి, ఆరోగ్యవంతమైన జీవితము సొంతమవు తుందన్నారు. యోగ, ధ్యానం, ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని, మంచి జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి, పెద్ద ఎత్తున మొక్కలు నాటి, పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆహ్లాదకరమైన పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా ఉదయం నడకకు వచ్చే వారికి ఉప యు క్తంగా ఉంటుందన్నారు. "ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం" సందర్భంగా సఖి సెంటర్ ఆధ్వర్యంలో ఎకో పార్కు వద్ద చిన్నారులతో మానవహారం ఏర్పాటు చేసి, మంత్రి చేతుల మీదుగా పోస్టర్లను విడుదల చేసిన ట్లు తెలి పారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా అభినందనలు తెలిపారు. ఈ రన్ లో విజేతలుగా నిలిచిన వారికి మెడల్స్ అందించి అభినందించారు. పురుషుల విభాగంలో జీడీసీ డిపార్ట్మెంట్ అశోక్ పోలీస్ శాఖలు కౌ స్ ఆర్మీ కి చెందిన ఆంజనేయులు మహిళా విభాగంలో మొదటి బహుమతి వర్షిత రెండవ బహుమతి సింధూర మూడో బహుమతి సోనాక్షి పొందారు. ఈ రన్ లో జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, సఖి నిర్వహ కురాలు చెన్నమ్మ తామస్, చంద్రశేఖర్, క్రీడాకారులు, ,వనపర్తి డిఎస్పి ఆనంద్ రెడ్డి సీఐ వనపర్తి మహేశ్వర్ జిల్లా ఎస్ఐలు పోలీస్ సిబ్బంది,విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



నేడు తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం

వనపర్తి : దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "తెలంగాణమహిళా సంక్షేమ దినోత్సవం" వేడుకలు నిర్వహించనున్నట్లు క్షేమ శాఖ అధికారి రామ మహేశ్వర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం వనపర్తి పట్టణంలోని రాజనగరం రోడ్డు కళ్యాణ సాయి గార్డెన్ లో ఉదయం గం.10.30 లకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు మానసిక రోగులకు వైద్య శిబిరం

వీపనగండ్ల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మానసిక రోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు . మానసిక వైద్యురాలు డాక్టర్ అంబుజా ఆధ్వర్యంలో శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలోని మానసిక రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

యువతకు శిక్షణ

వనపర్తి : రామ్కిఫౌండేషన్ సహకారంతో పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో18 సంవత్సరములు నిండి 28 సంవత్సరాలు లోపున్న యువతీ, యువకులకు 2 నుంచి 4 నెలలపాటు 100 శాతం ఉచిత శిక్షణ, భోజన వసతి సదుపాయం కల్పించనున్నట్లు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ సోమవారంం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ అనంతరం వారి విద్యా అర్హతలను బట్టి నెలకు రూ12000 నుంచి 18000 వరకు వేతనం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. యువతీ , యువకులు విద్యార్హతలు ఎస్ఎస్సీ, ఇంటర్, ఏదైనా డిగ్రీ చేసి ఉండాలని తెలిపారు. హైదరాబాద్ సమీపంలోని ఒంటిమామిడి దగ్గర ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9542433427 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

సాహితీ సౌరభం సినారె

- ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్



వనపర్తి : సాహితీ సౌరభం సినారే అని ప్రజావాహ్యకరుడు రాజారాం ప్రకాష్ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ప్రముఖ కవి సాహితీవేత్త, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సింగిరెడ్డి నారాయణరెడ్డి 7వ వర్ధంతిని టీజేఏసీ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజా రామ్ ప్రకాష్ మాట్లాడుతూ .. జ్ఞానపీఠ అవార్డు గ్రహీత పద్మశ్రీ పద్మభూషణ్ నంది అవార్డు గ్రహీత రాజ్యసభ మాజీ సభ్యులు తెలంగాణ ముద్దుబిడ్డ తెలుగు సాహిత్య ప్రపంచానికి చెరగని చిరునామా విశ్వంభర కావ్యం తెలంగాణకు విశ్వవ్యాప్తం చేసిన జ్ఞానపీఠ అవార్డు గ్రహీత విశ్వంభర కావ్యంతో తెలంగాణ సాహిత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు సినారే అని పొగిడారు. పద్యానికి పట్టం కట్టి గద్యానికి గజ్జ కట్టి గేయాలతో వియ్యం పొంది గజల్స్ తో విజిల్స్ వేయించి సినీ జగత్తులో పాటలఊట లను పుట్టించి తెలుగు కవితా మాగాణంలో పూసిన ఎర్ర మందారమై మట్టి మనిషి పుట్టుకను విశ్వంబరంతో ఆవిష్కరించి, తెలుగు భాష మాధుర్యాన్ని పద్యాలను సినీ గేయాలను రసభరితంగా ఆవిష్కరించి, సాహితీ సౌరభం అక్షరాలతో కవిత జలపాత ధారను పంచినవాడు వెన్నెల పాటల పూదోట జనానికి అందించి న జనం కవి, బహుభాషా కోవిదుడు సినారె అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలుగు భాషను కాపాడుకోవడానికి ప్రజలు కవులు కళాకారులు గాయకులు అందరూ భాష అభివృద్ధికి కృషి చేయాలని రాజారాంప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజాచారి పాల్గొని సినారె గురించి మాట్లాడారు. వాల్మీకి సేవా సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండల దేవన్న నాయుడు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తగవుల వెంకటస్వామి, కవి గాయకుడు విభూది ఈశ్వర్, గౌడ సంఘం జిల్లా నాయకుడు నిదర్శన్ గౌడ్, దళిత ఉద్యోగుల సంఘం నాయకుడు గంధం ఆంజనేయులు, నిరుద్యోగ సంఘర్షణ సమితి రాష్ట్ర నాయకులు గండు శివుడు, రెడ్డి సేవా సంఘం నాయకులు కర్ణాకర్ రెడ్డి, విద్యార్థి నాయకులు రాఘవేందర్ ,వేణు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జన్మదినం



కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటీలో పట్టణ బీఆర్ఎస్ కార్యకర్త డీ గణేష్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ యువనాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కే బీచ్ పల్లి, ప్రచార కార్యదర్శి పీ శంకర్, మహేష్, నరసింహ, కే నాగరాజు, డీ శివ, , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిక



పెబ్బేరు : మండలంలోని కంచిరావుపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు టీపీసీసీ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం కంచిరావు పల్లె గ్రామానికి చెందిన జైపాల్ రెడ్డి తోపాటు వందమందికి పైగా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి చిన్నారెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి స్వగృహం వద్ద కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అధికార పార్టీ నుంచి భారీగా చేరికలు ఉంటాయని రేవంత్ రెడ్డి అన్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దమందడి : వనపర్తి నియోజవర్గం పెద్దమందడి మండలంలోని మంగంపల్లి తండా, గట్లఖానపూర్ తండా నుంచి భారీ సంఖ్యలో యువకులు సోమవారం ఏఐసీసీ కార్యదర్శి, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి సత్యరెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం వనపర్తి నియోజవర్గంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్‌రెడ్డి,మంగంపల్లి,గట్లఖానాపురం యువకులు పాల్గొన్నారు.

బొలెరో వాహనం బోల్తా..

- ఇద్దరు మృతి - పలువురికి గాయాలు

పెద్దమందడి : అతివేగం, నిర్లక్ష్యం కారణంగా బొలెరో వాహనం డ్రైవర్ నడపడం వలన జాతీయ రహదారిపై ఉన్న వంతెన పైనుంచి వాగులో బోల్తా పడడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం హైదరాబాదు నుంచి AP 39 TS8761 అను నెంబర్ గల బొలెరో వాహనం కర్నూలు వైపు వెళ్తుండగా 44వ జాతీయ రహదారి మోజర్ల గ్రామ శివారులోని బుర్రవాగు వంతెన పై నుంచి అదుపుతప్పి వాగులో పడిపోయింది. అనంతపురంకు చెందిన డ్రైవర్ ప్రభాకర్ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతో జాతీయ రహదారిలో పనిచేస్తున్న టోల్ ప్లాజా సిబ్బంది కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన మల్లమ్మను బొల్లారా వాహనం ఢీ కొట్టి వంతెన పై నుంచి కింద పడిపోయింది. ఘటనలో మల్లమ్మ కు కాలు విరగగా, బొలెరో వాహనం లో కూరగాయల వ్యాపారం చేసే 5 మంది వ్యాపారస్తులు ఉన్నారు. వాహనం బోల్తా డ్రైవర్ తో సహా అందరికీ తీవ్ర గాయాలయ్యాయి.. క్షతగాత్రులను పోలీసు వారు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు ఇద్దరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వారి వివరాలు తెలియాల్సి ఉంది. పై ఘటన గూర్చి పోలీస్ స్టేషన్ లో ఎలాంటి ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు.



మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రభుత్వం విఫలం

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి

కొత్తకోట : మున్సిపాలిటీని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం పెంచిన ఇంటి పన్ను తగ్గించాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కేంద్రంలోని చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించి, అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీని అభివృద్ధి చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం, మున్సిపల్ పాలకమండలి విఫలమైందన్నారు. గ్రామ పంచాయతీ మున్సిపాలిటీగా ఏర్పడ్డ మూడేళ్ల వరకు పాత పద్ధతిలోనే అన్ని రకాల పన్నులు చెల్లించే నిబంధనలున్న అడ్డగోలుగా స్థానిక మున్సిపాలిటీ పాలకమండలి, బీఆర్ఎస్ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ఇంటి పన్ను పెంచడం అనైతికమన్నారు. కొత్తకోట మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నామని ప్రకటనలే తప్పా స్థానిక ఎమ్మెల్యే మున్సిపాలిటీకి ఒరగబెట్టిందేమి లేదని మండిపడ్డారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే అల ప్రజలకు ఇచ్చిన హామీలు కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రానికి 30 పడకల ఆసుపత్రి, డిగ్రీ కాలేజ్, ఉర్దూ మీడియం డిగ్రీ కాలేజ్ తదితర హామీలు నెరవేర్చలేదన్నారు. మున్సిపాలిటీలో డ్రైనేజీ నిర్మా ణం చేయకుండా, డివైడర్ నిర్మాణం చేయడంతో వర్షాకాలంలో రహదారికి ఇరువైపులా వ్యాపా రస్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితులు లేకపోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డివై డర్ నిర్మాణం కూడా జాతీయ రహదారి మదర్ థెరిసా విగ్రహం వరకు ఏర్పాటు చేయాల్సి ఉన్న అసంపూర్ణంగా డివైడర్ నిర్మాణం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తకోటకు స్థానిక ఎమ్మెల్యే అల ఇచ్చిన హామీలు, చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమంటూ ఎమ్మెల్యే అలకు జీఎంఆర్ సవాల్ విసిరారు. అదేవిధంగా పెంచిన ఇంటి పన్నును తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మున్సిపాలిటీ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కొత్తకోట మాజీ సర్పంచులు, మాజీ వార్డు మెంబర్లు, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బాధితకుటుంబానికి పరామర్శ

పెద్దమందడి : మండలంలోని మోజర్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ నాయకులు గడ్డం సుధాకర్ రెడ్డి, సేవకుల నరసింహ కుటుంబీ కులను ఆదివారం రాత్రి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజ న్‌రెడ్డి పరామశించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొజర్ల సర్పంచ్ సునీత తిరుపతయ్య, బీఆర్ఎస్ అధ్యక్షులు సతీష్, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



పెద్దమందడి : మండలంలోని మునిగిళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు అందజేశారు. గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశాలు పొందిన పదో తరగతి విద్యార్థులను ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పీ.శంకర్‌గౌడ్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని పాఠశాలలు ప్రారంభమైనందున విద్యార్థులు తరగతులకు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీ.శంకర్ గౌడ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు గౌడ్, విష్ణువర్ధన్, నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోండి



కొత్తకోట : సీ.ఎస్.సీ.హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో మదనాపూర్ మండలంలోని దంతనూరు గ్రామంలో సోమవారం భవన నిర్మాణ కార్మికులకు 54రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా భవననిర్మాణ సంఘం మండల అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం భవన నిర్మాణ సంఘ కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వాటిని కార్మికులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రావణి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చీర్ల శ్రీనివాసులు,టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, జమ్ములు, భవననిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు నరేందర్, సీ.ఎస్.సీ హెల్త్ కేర్ జిల్లా కోఆర్డినేటర్ నరేష్, క్యాంప్ కో ఆర్డినేటర్ భాస్కర్, వైద్య సిబ్బంది పెద్దఎత్తున భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

నాయకులను విడుదల చేయాలి

– సీపీఐ జిల్లా కార్యదర్శి బీ ఆంజనేయులు

ధరూరు : ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన సందర్భంగా సోమవారం గద్వాలలో అఖిల పక్ష ప్రజా సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయటాన్ని భారత కమ్యునిస్టు పార్టీ తీవ్రంగా ఖండించింది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. ఆంజనేయులు డిమాండ్ చేశారు. అరెస్టులతో ఉద్యమాలను అపాలనుకోవడం సరికాదన్నారు. అఖిలపక్షం ప్రతిపాదించిన మెడికల్ కాలేజీ తో సహ తదితర డిమాండ్లను పరిష్కరించాలన్నారు. పోరాడి త్యాగాలు చేసి సాధించుకున్న రాష్ట్రంలో ప్రజల తరుపున మాట్లాడే పార్టీలకు, సంఘాలకు హక్కులేకుండ చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాలు

వీపనగండ్ల : సబ్సిడీపై పచ్చి రొట్ట, జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏ ఈఓ, శివ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని గోపాల్దిన్నె రైతు వేదికలో రంగవరం, గోవర్ధనగిరి, గోపాల్ దిన్నె రైతులకు 65శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు కావలసిన రైతులు పొలం పాస్ పుస్తకం ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకువచ్చి రైతు వేదిక వద్ద పర్మిట్ రాయించుకోవాలని సూచించారు వాన కాలంలో పొలం ఖాళీగా ఉంచి రబీలో మినుములు లేదా ఇతర పంటలు వేయాలనుకునే రైతులు మిరుపవేసే రైతులు జీలుగా వేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎకరాకు 12 కేజీల విత్తనాలు వేయాలని 45 రోజుల సమయంలో పూత వచ్చినప్పుడు కలియ దున్నాలన్నారు ఎకరాకు ఒక బస్తా యూరియా వస్తా డీఏపీ ఎనిమిది కేజీల పొటాస్ తక్కువ వేసుకోవచ్చు అన్నారు. జీలుగా మీ పొలానికి సత్వను, పునర్ తేజ ని ఇచ్చి నీళ్లలో చౌడు లక్షణాలు తగ్గి, భూసారం పెరిగి, సూక్ష్మజీవులు వృద్ధి చెంది, ఎన్పీకే సూక్ష్మ పోషకాలు లభ్యత పెరుగుతుందని వివరించారు. జీలుగా 30 కేజీల బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందని 30 కేజీల బస్తా ధర రూ. 2407లు ప్రభుత్వ సబ్సిడీ రూ.1564 పోను రూ. 843లు చెల్లించాలని సూచించారు. ఆసక్తి గల రైతులు విత్తనాలు తీసుకెళ్లాలని కోరారు.

పని వద్దు.. చదువు ముద్దు

- జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్

వనపర్తి : అనంతరం "ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం" సందర్భంగా వనపర్తి పట్టణంలోని హిందీ బిఈడి కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం సభ్యులతో ప్రతిజ్ఞ నిర్వహించి, "పని వద్దు- చదువు ముద్దు" గోడ పత్రికలను ఆయన విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మికులను పనులలో పెట్టుకోరాదని, వారు విద్య అభ్యసించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. సఖి కేంద్రం ద్వారా ఎంతో మందికి ఆదరణ కల్పిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సఖి నిర్వహకురాలు చిన్నమ్మ తమస్, సీడబ్ల్యూసి. చైర్మన్ అలివేలమ్మ, రాం బాబు, లక్ష్మి, సౌజన్య శ్రీలక్ష్మి, సఖి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్, కల్వకుర్తి
నాగర్‌కర్నూల్, జిల్లా
3
మంగళవారం 13 జూన్ 2023

నూతన కలెక్టరేట్‌లో తొలి ప్రజావాణి 122 ఫిర్యాదులు

నవతెలంగాణ- కందనూలు

నూతన కలెక్టరేట్‌లో తొలిసారిగా ప్రజావాణి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలపై 122 దరఖాస్తులను స్వీకరించినట్లు అదనపు కలెక్టర్ మోతిలాల్ సభావాట్ తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆయన ఆదేశించారు.ప్రతి ఫిర్యాదును అధికారులు జవాబుదారుతనంగా స్వీకరించి, పరిష్కరించాలనన్నారు.ప్రజలకు సుపరిపాలన అందించేందుకు ప్రతి శాఖ అంకితభావంతో పనిచేయాలన్నారు.ప్రతి ఉద్యోగి ప్రజలకు అంకితభావంతో నిస్వార్ధంగా సేవలందించినప్పుడే వారు ప్రజాభిమాన్ని చురగొంటారని ఉద్యోగులకు సూచించారు.జిల్లాలో దశాబ్ది దినోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. డిఆర్డిఓ నర్సింగ్ రావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి నటరాజ్ ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా తెలంగాణ రన్

• అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్



నవతెలంగాణ- కందనూలు

ప్రపంచ దిగ్గజ సంస్థల పెట్టుబడులతో తెలంగాణ పారిశ్రామిక కేంద్రంగానే గాక బలమైన ఆర్థికశక్తిగా ఎదుగుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు తెలంగాణ అభివృద్ధికి నిదర్శనమని నాగర్ కర్నూల్ అదనపు కలెక్టర్ మోతిలాల్ సభావత్ అన్నారు తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో సోమవారం ఉదయం నాగర్ కర్నూలు పట్టణంలో తెలంగాణ రన్ ను నాగర్ కర్నూల్ పెరేడ్ గ్రౌండ్ నుండి మినీ ట్యాంక్ బండ్ వరకు తెలంగాణ 2కే రన్‌ను ఘనంగా నిర్వహించారు. ట్యాంక్ బండ్‌లోని పెద్ద జాతీయ జెండా వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రన్‌ను అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్ అదనపు ఎస్పీ రామేశ్వర్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పలు ప్రపంచ దిగ్గజ సంస్థల పరిశ్రమల పెట్టుబడులతో తెలంగాణ ప్రపంచ పారిశ్రామిక కేంద్రంగా బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతూనే తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ఆయన అన్నారు.దిశాబ్ద పాలనలో తెలంగాణ ఎన్నో రంగాలు అభివృద్ధి చెందాయని, తెలంగాణ యువత స్వయం శక్తితో ఆర్థికంగా ఎదుగుతూ తమ కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నారని ఆయన అన్నారు.ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రజలకు అందించేందుకు జిల్లా యంత్రాంగం తోడ్పాటున అందిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రామేశ్వర్, డిఆర్డిఓ నర్సింగ్ రావు, జిల్లా యువజన సర్వీసుల క్రీడల శాఖ అధికారి నటరాజ్, జిల్లా పశ్చిమవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, సిపిఓ భూపాల్ రెడ్డి, స్కూల్ గేమ్స్ కార్యదర్శి పాండు, వ్యాయామ ఉపాధ్యాయులు సిఐలు, ఎస్ఐలు, యువకులు,పోలీసులు ు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పర్సన్స్ ను నియమించాలి

నవతెలంగాణ -కందనూలు

2023-24 నూతన విద్యాసంవత్సరం మొదలవడంతో పాఠశాలల్లో పారిశుద్ధ్య పర్సన్స్ లేకపోవడం వలన పాఠశాలలను శుభ్రం చేయించడానికి ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారని కనుక పాఠశాలలకు ప్రత్యేకంగా పారిశుద్ధ్య పర్సన్స్ ను నియమించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి డా.యం.శ్రీధర్ శర్మ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో గత రెండు సంవత్సరాలుగా పాఠశాలల్లో పారిశుద్ధ్య పర్సన్స్ ను నియమించకుండా పారిశుద్ధ్య పనులను గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీ లకు అప్పజెప్పడంతో వారు సమయానికి అందుబాటులో లేకపోవడంవలన పాఠశాలల పరిశుభ్రత అంశం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కొన్ని చోట్ల వారు విధులు నిర్వహిస్తున్నప్పటికీ చాలా గ్రామ పంచాయతీల్లో ఆ పరిధిలోని వివిధ రకాల పనిభారంతో కార్మికులు పాఠశాలల్లో పనిచేయడానికి ఇబ్బందిగా మారిందన్నారు. చాలా పాఠశాలల్లో ఈ రోజు ఉపాధ్యాయులే వీలైనంతగా పనులు చేసుకున్నారని ఇది శోచనీయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వలెనే పాఠశాలలకు ప్రత్యేకంగా పారిశుద్ధ్య పర్సన్స్ ను నియమించాలని వారు డిమాండ్ చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, కె.శంకర్, ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, జిల్లా కోశాధికారి జె.బాల్‌రాజు జిల్లా కార్యదర్శులు ఉన్నారు.

సీసీ రోడ్లు ప్రారంభం



నవ తెలంగాణ- అచ్చంపేట

పదర మండల కేంద్రంలోని రామాలయం కాలనీ లో సోమవారం రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు పనులను బి ఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఎల్లమ్మ శ్రీను, సునీత శ్రీను, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోలిశ్రీనివాసులు, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ యాదవ్, గ్రామ అధ్యక్షులు నారయ్య యాదవ, నాయకులు ముత్యాలు ,వెంకటయ్య, రాముడు, రామాలయ కమిటీ చైర్మన్ పెద్దిరాజు యాదవ్, గుతేధర్ జబ్బు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

• తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు



నవతెలంగాణ - కందనూలు

గ్రామపంచాయతీ కార్మికులను క్రమబద్ధీకరించి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భత్తుల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం సమ్మె నోటీసును డిపిఓ కార్యాలయంలోని సూపర్నెంట్ కు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని అంతలోపే తమ డిమాండ్స్ పరిష్కరించాలని కోరారు పంచాయతీలలో ఆదాయం ఉన్న చోట వేతనాల పెంపుకు అనుమతి ఇవ్వాలని పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ 19 వేల రూపాయలు చెల్లించాలని కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శిగా నియమించాలని ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయతీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని కార్మికుల వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని వారాంతపు సెలవులు పండుగ సెలవులు జాతీయ అర్జిత సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ కోశాధికారి అశోక్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ ప్రధాన కార్యదర్శి మల్లేష్, నాయకులు రామకృష్ణ, కురుమయ్య,రాము, బాలస్వామి తదితరులు ఉన్నారు.

' లక్ష ' దరఖాస్తులకు పరుగో పరుగు..

• కిక్కిరిసిన మీసేవ తహసిల్దార్ కార్యాలయం
• ఇసుక జల్లి ఉసుగొల్పుతున్న ప్రభుత్వం
• విస్మయం వ్యక్తం చేస్తున్న ప్రజలు



నవతెలంగాణ - బల్మూరు

ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రకటిస్తున్న బీసీలకు లక్ష రూపాయల పథకం గ్రామీణ ప్రాంతాలలో ఆయా సామాజిక బీసీ వర్గాల ప్రజలను ఉక్కిరిబిక్కి గురి చేస్తున్న వైనం మండల వ్యాప్తంగా కనిపిస్తున్నది. సోమవారం మండల కేంద్రంలో దరఖాస్తులు చేసుకునేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు ఆదాయం కులం ధ్రువీకరణ పత్రాల తీసుకునేందుకు హల్చల్ చేయడం కనిపించింది. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మరియు మీసేవ ఇంటర్నెట్ సేవ కేంద్రాల వద్ద ప్రజలు ఎన్నడూ లేని విధంగా భూమి గుడి దరఖాస్తులు తీసుకునేందుకు సర్టిఫికెట్లు పొందేందుకు అత్యుత్సాహం చూపారు. దీంతో "ఇసుక చల్లి దయ్యాలను ఉసిగొలుపుతున్నట్లు" లక్ష రూపాయలు వచ్చేది ఎంత మందికి తెలియదు కానీ ఇంతమంది తమ తమ పనులను మానుకొని సర్టిఫికెట్ల కొరకు ఎగబడడం పట్ల పలువురు ఈ విధంగా అనుకుంటున్నారు. ఈనెల 20 చివరి తేదీ అని ప్రకటించడంతో సర్టిఫికెట్లు పొందేందుకు ఆయా గ్రామాల ప్రజలు హడావుడి ఆందోళన చెందుతూ కార్యాలయాలు కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. దరఖాస్తు చేసుకునేందుకు మరో 10 రోజులు పొడిగించాలని కూడా ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో మరియు తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో అదేవిధంగా మీసేవ కేంద్రాల ముందు ద్విచక్ర వాహనాలు లైన్ ఎక్కువగా నిలుచుండడమే ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు.



14 ఏళ్ల లోపు పిల్లలను పని చేయించడం నేరం



నవతెలంగాణ- తెలకపల్లి

18 ఏళ్ల లోపు పిల్లలను పని చేయించడం చట్ట ప్రకారం నేరమని ప్రతి ఒక్కరూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కృషి చేయాలని నాగర్ కర్నూలు జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి జిల్లా చైర్మన్ రాజేష్ బాబు, ఎంపీపీ కొమ్ము మధులు అన్నారు సోమవారం మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో ఎంపీపీ కొమ్ము మధు అధ్యక్షతన జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా లీగల్ అథారిటీ కార్యదర్శి జి సబిత, ఎంపీపీ కొమ్ము మధు, గ్రామ సర్పంచ్ మిద్దె లక్ష్మయ్య, ప్రధాన ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, ఏ జి పి శ్యాం ప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ రోజా,లీల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కోడేరు :బడీడు పిల్లలు బడిలోనే చేర్పించాలని తహశీల్దార్ మల్లికార్జునరావు అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ సందర్భంగా కొడైర్ మండల కేంద్రంలో కరపత్రాల విడుదల చేసి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాల కార్మికులను ఎవరైనా పనిలో పెట్టుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా బాల కార్మికులు కల్పిస్తే మాకు కానీ,పోలీసు ,కార్మిక శాఖాకు కానీ సమాచారం ఇవ్వాలని తెలియజేస్తూ ప్రజా చైతన్య కార్యక్రమం బాల కార్మికులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ముఖ్యంగా ఇటుక బట్టీలలో పిల్లలు ఉన్నట్లయితే సమాచారమివ్వాలన్నారు. బడిబాట కార్యక్రమం అదేవిధంగా స్కూల్లో రీఓపెనింగ్ అవుతున్నాయి. కావున ఏ ఒక్కరు కూడా బాల కార్మికుడు కార్మికులుగా మిగలకూడదని బడి ఈడు పిల్లలు ఉండాలన్నారు. బాల కార్మికులు ఎక్కడన్నా ఉన్నట్లయితే చైల్డ్ లైనుకు 1098 మరియు 100 పోలీసుకు డయల్ చేయాలన్నారు. 20 వేల రూపా యల జరిమానా మరియు 2 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని అన్నారు .తరువాత తీగలపల్లి గ్రామంలో కమ్యూనిటీ చేత ర్యాలీ చేశారు. కార్యక్రమములో ఎస్‌వికే మండల కో ఆర్డినేటర్ విజయమ్మ , డిటి జయలక్ష్మి, హెచ్ఎం. చిరంజీవి, టీచర్స్ మంజుల, ప్రణీత, కవిత, అంగన్వాడీ టీచర్స్ నిర్మల ,కృష్ణమ్మ,ఎస్ వి కే సిబ్బంది చెంద్రయ్య, పురుషోత్తం పాల్గొన్నారు.



కందనూలు : జూన్ 12 అంతర్జాతీయ బాలకర్మిక వ్యతిరేక దినోత్సవన్ని పురస్కరించుకొని కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామం లో గీతాంజలి స్కూల్ లో మహిళ సంఘాల ఆధ్వర్యంలో విద్య పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మండల్ కోఆర్డినేటర్ వశిష్ట కుమార్ వ,ప్రైమరీ స్కూల్ అధ్యాపకులు నాగరాజు, రాము, గోపి, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

గురుకుల పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ- ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల కేంద్రంలో బాలుర ప్రాథమిక పాఠశాల ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ఈ ఇంగ్లీష్ మీడియం మా పాఠశాలలో నాలుగో తరగతి చదివి గురుకుల పాఠశాలలకు ఎంపికైన కాలూరి ప్రజ్ఞ, ఆలూరి తారక, మధునాగుల ప్రణవి, మధునాగుల సింధు, రక్త హేమవర్షిని, మిరియాల స్వప్న, ఆలూరి తేజ్ కుమార్, బొల్లె అరవింద్, గురుకులాలకు ఎనిమిది మంది విద్యార్థులు గురుకులాలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఉపాధ్య బృందం, కమిటీ సభ్యులు సోమవారం విద్యార్థిని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, విద్యా అభిమానులకు, శ్రేయోభిలాషులకు, గ్రామస్తులను అభినందిస్తూ మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి వారి భవితకు బంగారు బాటను వేయాలని ప్రధానోపాధ్యాయులు ఒక ప్రకటనలో తెలిపారు.

14 నుంచి పది సప్లమెంటరీ పరీక్షలు: డీఈఓ



కందనూలు : టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు డీఈఓ గోవిందరాజులు సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14వ తేదీ నుంచి 20 వరకు జరిగే పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఎస్ఆర్ మెమోరియల్ శ్రీ చైతన్య పాఠశాలల్లో 2 పరీక్షా కేంద్రాల్లో జరుగుతాయని డిఈవో వెల్లడించారు. జిల్లా కేంద్రంలో జరిగే పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలకు 823 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా నుంచి సప్లమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులందరూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే పరీక్షా కేంద్రాలకు సకాలంలో హాజరుకావాలని ఆయన సూచించారు. ఉదయం 9:30 నుండి 12:30 వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. 9:35 తర్వాత ఎవరిని పరీక్ష కేంద్రాల్లో అనుమతించారని విద్యార్థులు సకాలంలో హాజరు కావాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే సిబ్బంది సెల్ ఫోన్లు తీసుకురావద్దని సెల్ ఫోన్లతో ఎవరైనా హాజరైతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పరీక్షలు ప్రశాంతంగా నడిపించేందుకు రెండు పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డిఈఓ తెలిపారు.

పంచాయతీ కార్యదర్శి "సాదిక్ పాషా ను సస్పెండ్ చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ- పెంట్లవెల్లి

పంచాయతీ కార్మికులపై అసభ్యకరంగా ప్రవర్తించిన పంచాయతీ కార్యదర్శి "సాదిక్ పాషాను సస్పెండ్ చేయాలి.సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డీ.ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో పెంట్ల వెల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి షాధిక్ పాషా ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎంపీడీవో కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలోనీ ఎంపీఓ భరత్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ పెంట్లవెల్లి గ్రామపంచాయతీ కార్మికులైన గంగులు, చందు, కృష్ణయ్య లపై పెంట్లవెల్లి పంచాయతీ కార్యదర్శి సాదిక్ పాషా ఇష్టం వచ్చినట్లు బూతులు, తిడుతూ, అసభ్య పదజాలంతో మాట్లాడి కార్మికులపై వీరంగం చేసిన సాదిక్ పాషాను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కరోనాకాలంలో గ్రామపంచాయతీ కార్మికులు ప్రాణాలకు తెగించి గ్రామాలను శుద్ధి చేసి గ్రామపంచాయతీ సర్పంచులకు కార్యదర్శులకు అవార్డులు తెచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికుల ను దేవుళ్ళని మాట్లాడుతుంటే అలాంటి దేవుళ్ళపై చెయ్యి చేసు కోవడం దుర్మార్గమన్నారు. పంచాయతి కార్యదర్శి సాదిక్ పాషాను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిఐటి యు ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు ,చిట్టెమ్మ, ఖాసిం, చెన్నమ్మ, గంగులు, చందు, కృష్ణయ్య, వీర గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు అందరం కృషి చేద్దాం

• టీపీసీసీ రాష్ట్ర మహిళా కార్యదర్శి కాటమోని తిరుపతమ్మ కృష్ణయ్య గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తానని టీపీసీసీ రాష్ట్ర మహిళా కార్యదర్శి కాటమోని తిరుపతమ్మ కృష్ణయ్య గౌడ్ అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మాట్లాడారు. ఎలాంటి హామీ లేకుండా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న కొల్లాపూర్ రాజకీయ నాయకులకు స్వాగతం పలుకుతూ.. కాంగ్రెస్ పార్టీలోకి ఎలాంటి హామీ లేకుండా కొల్లాపూర్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయడానికి ఇటీవల చేరిన మరియు చేరబోతున్న నాయకులకు టీపీసీసీ రాష్ట్ర మహిళా కార్యదర్శి కాటమోని తిరుపతమ్మ కృష్ణయ్య గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకుల అనుచరులు తమ నాయకులకే టికెట్ వస్తుందని ప్రచారం చేయడం వలన కాంగ్రెస్ మద్దతు దారులు భయాం దోళనకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఇది చివరకు పార్టీ ఓటమికి దారి తీస్తుందని తెలిపారు. సర్వేల ఆధారంగానే పార్టీ ఎవరికి అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. ఎలాగో కొల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది. రాష్ట్ర స్థాయి నేతలుగా చెప్పుకునే వాళ్లను పార్టీలో చేర్చుకొని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పార్టీ బలహీనంగా ఉన్న నియోజక వర్గాల్లో అవకాశం కల్పించా లన్నారు. ఎందుకంటే రాష్ట్ర స్థాయి నేత లుగా చెప్పుకునే వాళు ఏ నియోజకవర్గంలోనైనా గెలిచి చూపిస్తామన్నారు. పార్టీలు నిర్వహించిన వివిధ సర్వేల్లో కొల్లాపూర్‌లో బహుజలకు అవకాశం కల్పించడం వల్ల పార్టీ గెలుపు సునాయాసం అవుతుందన్నారు. కొల్లాపూర్ లో బహుజనులకు అవకాశం కల్పించడం వలన వివిధ వర్గాల మరియు పార్టీల నాయకులు మద్దతు ఇస్తారని గుర్తుచేశారు. రాష్ట్ర స్థాయి నేతలుగా చెప్పుకునే వాళ్ళను పార్టీ బలహీనంగా ఉన్న చోటికి పంపితే పార్టీ గెలుపునకు కృషి చేస్తారని తెలిపారు. కొల్లాపూర్ రాజకీయ నాయకులు అనుకూలంగా ఉండి పార్టీ గెలుపుకు మరీంత కృషి చేస్తుందన్నారు.

కల్వకోలులో ఆటో యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక



నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కల్వకోల్ గ్రామంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం ఆటో యూనియన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించినట్లు జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికలలు సిపిఐ కార్యవర్గ సభ్యురాలు ఇందిరా, గ్రామ మాజీ సర్పంచ్ వి జెయుడు ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆటో యూనియన్ ఎన్నికల నిర్వహించి ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఆటో యూనియన్ అధ్యక్షులుగా జనంపల్లి రాముడు, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా కడతాల పరమేష్, సహాయ కార్యదర్శిగా పట్నం మహేష్ ,కోశాధికారులుగా కురుమయ్య, కార్తిక్ లను, యూనియన్ సభ్యులుగా సైదులు,దాసు, గణేశులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఏఐటియుసి అధ్యక్షులు కిరణ్ కుమార్ తెలిపారు.

కురందాస్ చంద్రయ్య ఘన నివాళ్లు



నవతెలంగాణ -కొల్లాపూర్ రూరల్

సోమశిల గ్రామానికి చెందిన కురందాస్ చంద్రయ్య గారి భౌతికకాయానికి పులమాలతో నివాళులు అర్పించిన మాజీ మంత్రి జూపల్లి గారు. కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామానికి చెందిన కురందాస్ చంద్రయ్య ఆదివారం అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న జూపల్లి కృష్ణారావు సోమశిల గ్రామానికి చేరుకుని కురందాస్ చంద్రయ్యగారి భౌతికకాయానికి పులమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జూపల్లి గారితో పాటుగా కొల్లాపూర్ మండల, సోమశిల గ్రామ ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు, జూపల్లి అనుచరులు పాల్గొన్నారు.

సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి





నవతెలంగాణ - తిమ్మాజీపేట

ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వున్నా సిపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా అధికారి శ్రీనివాసులు గ్రామ సర్పంచ్ గోపాల్ గౌడ్ జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి ,ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు వున్నారు.

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల కేంద్రంలో సోమవారం బడి గంట మోగి పాఠశాలలు ప్రారంభమయ్యాయి. అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు మండల కేంద్రంలో ఎంఈఓ సిబ్బంది అన్ని పాఠశాలలకు 1 వ తరగతి నుంచి పదవ తరగతి వరకు సతీష్ స్కూల్ అసిస్టెంట్ ఉప్పునుంతల హైస్కూల్ కు ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ సిబ్బంది తిరుపతి, శ్రీను, నరేష్, వెంకటయ్య, విజయ్ ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేత

నవతెలంగాణ - తెలకపల్లి

మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన తిరుపతయ్య ఇటీవల అనారోగ్యానికి గురి కాగా విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1లక్ష రూపాయలు మంజూరు చేయించి అందుకు సంబంధించిన ఎల్వోసీ లెటర్ ను సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనసూయ సుధాకర్ మాజీ ఎంపిటిసి బంగారయ్య, నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4
మంగళవారం 13 జూన్ 2023

దశాబ్ది స్ఫూర్తిని ప్రతిభింబించేలా 'తెలంగాణ రన్'

- ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి



నారాయణపేటటౌన్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది స్ఫూర్తిని ప్రతిబింబించేలా జిల్లా వ్యాప్తంగా 'తెలంగాణ రన్'ను ఘనంగా నిర్వహించినట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ 2కే రన్ కార్యక్రమం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరైడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభమై సావర్కర్ చౌరస్తా, సత్యనారాయణ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు పరుగు కొనసాగింది. ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక శాసన సభ్యులు ఎస్.రాజేందర్ రెడ్డి, కలెక్టర్ కోయ శ్రీ హర్ష జెండా ఊపి తెలంగాణ 2కే రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రగతిని చాటుతూ ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన తెలంగాణ 2 కే రన్ విజయవంతం చేశామన్నారు. సుపరిపాలన దినోత్సవాల పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా నియోజక వర్గాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా యువజన, క్రీడల శాఖ భాగస్వామ్యంతో వయ స్సుతో నిమిత్తం లేకుండా పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొని స్ఫూర్తిని చాటుకున్నారని అన్నారు. జూన్ 14న బుధవారం తెలంగాణా వైద్యారోగ్య దినోత్సవాన్ని జరుపుకో వాల న్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రజల ప్రాణా లను కాపాడవచ్చని పేర్కొన్నారు. 14న నారాయణ పేట, మక్తల్ నియోజకవర్గ కేంద్రాల్లో శీల గార్డెన్‌లో దశబ్ది ఉత్సవాలు నిర్వహించబడతాయన్నారు. యువత ముందుకు వచ్చి రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలు కాపాడిన వారవుతారని అన్నారు. ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పోటీ పరుగు కాకుండా ఐక్యతను చాటుతూ యువత తెలంగాణ 2కే రన్ పూర్తి చేసి విజయవంతం చేశారన్నారు. చెడుఅలవాట్లకు గురికాకుండా తమ ఆరోగ్యం పై శ్రద్ధ ఉంచి రోజు ఓ గంట పాటు వ్యాయామం, వాకింగ్ , రన్నింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, మున్సిపల్ చైర్ పర్సన్ జీ. అన సూయ, సీఐ లు రవి బాబు, శ్రీకాంత్ రెడ్డి, ఆర్ఐ కృష్ణయ్య, ఎస్ఐ సురేష్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు, ఉపా ధ్యాయులు, పీఈటీలు, యువకులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

- సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బీ.రాము



నారాయణపేటటౌన్ : తెలంగాణ ప్రజల ఆకాంక్ష దీక్ష దివస్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్ మీదుగా పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు బోయిన్‌పల్లి రాము అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బీ.రాము హా జరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి జూన్ 2 నాటికి దశాబ్దం గడుస్తున్న కేసీఆర్ ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. రాష్ట్రం ఏర్పాటు కోసం విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, సకలజనులు తెలంగాణ రాష్ట్రం కోసంఉద్యమించి బలిదానం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీళు ,, నిధులు నియామకాలు జరుగుతాయని ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చి 10 సంవత్సరాలు గడుస్తున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా టీఆర్ఎస్ పాలన కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దశాబ్ది ఉత్సవాల పేరుతో హంగుఆర్భాటాలు చేస్తుండటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లా నాయకులు సలీం, పీఓడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ బంగారు తెలంగాణలో పేదల బతుకులు మారలేదన్నారు. పేదల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, ఉద్యోగా ఖాళీలను భర్తీ చేయాలని, రైతులకు రుణ మాఫీ చేయాలి, రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ధరణి వెబ్సైట్ అవకతవకలను వెంటనే సరి చేయాలని, దళితు లకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి బీ. నరసింహులు, మద్దూర్ మండల కార్యదర్శి కొండ నరసింహులు, ఊట్కూర్ మండల కార్యదర్శి రామాంజనేయులు, పట్టణ కార్యదర్శి కెంచ నారాయణ, పీఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి సౌజన్య , జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, కోటకొండ ఎంపీటీసీ సునీత, పాతపల్లి సర్పంచ్ కృష్ణయ్య డివిజన్ నాయకులు, నారాయణ, హాజీమలంగ్, చెన్నప్ప, పీడీఎస్‌యూ రాష్ట్రఅధ్యక్షులు రామ కృష్ణ, మారుతి, కృష్ణ, తాయప్ప, పీ వై ఎల్ నాయకులు అంజి, రాజు, ఏ అంజి, రాము, మైనార్టీ కాలనీ నాయకులు, సతీష్, చందర్ పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించండి



ఊట్కూర్ : గత ఐదు రోజుల క్రితం వీచిన ఈదురుగాలులకు మండలంలోని బిజ్వార్, పులి మామిడి గ్రామాల మధ్య పులిమామిడి చెరువు కట్ట సమీపంలో వేపచెట్టు రహదారిపై విరిగిపడింది. దీంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారిపై పడిన చెట్టును తొలగించి వాహనదారుల ఇబ్బందుల తొలగించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయ కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఊట్కూర్ : గ్రామాభివృద్ధే లక్ష్యమని తిప్రాస్‌పల్లి సర్పంచ్ సుమంగళ అన్నారు. సోమవారం మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామంలో సీసీరోడ్ నిర్మాణ పనులను స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. గ్రామానికి చెందిన పార్వతమ్మ ఇంటి నుంచి ఆర్ అండ్ బీ రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ జోనల్ ఉపాధ్యక్షులుగా కాశీనాథ్

నారాయణపేట టౌన్ : లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏజెంట్ అసోసియేషన్ జోనల్ ఉపాధ్యక్షులుగా నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన కాశీనాథ్ ఎన్నికయ్యారు. సోమవారం ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లా కేంద్రంలో జరిగిన ఏజెంట్ అసోసియేషన్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎల్ఐసీ ఏజెంట్ సమస్యల పరిష్కారానికి వారి సంక్షేమానికి కృషి చేస్తానని కాశీనాథ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసీపై జీఎస్టీ ఎత్తివేయాలని ఏజెన్సీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఏజెంట్స్ సమస్యల పరిష్కారానికి ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాలమూరు బ్రాంచ్ జనరల్ సెక్రెటరీ బసిరెడ్డి నాయకులు లాలప్ప, భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు అభివద్ధికి నిదర్శనం

జోగులాంబ గద్వాల : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు తెలంగాణ అభివద్ధికి నిదర్శనం అని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం రాజీవ్ చౌరస్తా నుంచి కృష్ణవేణి చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన తెలంగాణ రన్‌ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో 21 రోజులపాటు వివిధ రకాల పండుగలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ నెల 22 వరకు జరిగే ఉత్సవాలు తెలంగాణ అభివద్ధికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్, ఆర్డీవో రాములు, ఈ డీ రమేష్ బాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నారాయణపేటటౌన్ : నారాయణపేట మండ లంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పను లకు ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి భూమి పూజ చేశారు. జలాల్ పూర్ గ్రామ ంలో రూ.15 లక్షలతో ఎస్సీ కమిటీ భవనానికి భూమి పూజ, జాజాపూర్ గ్రామంలో రూ.15 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ భవనం రూ.15 లక్షలతో మహిళ సంఘం శేర్న పల్లి గ్రామంలో రూ.15 లక్షలతో బీసీ కమిటీ భవనానికి, లింగంపల్లిలో రూ.22 లక్షలతో ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో విశ్రాంతి భవనానికి, సింగారంలో రూ.15 లక్షలతో మహిళా సంఘం భవనానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్ : సీఎం





ధరూరు : తెలంగాణ రాష్ట్రం అనేక రంగాలలో దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. సోమ వారం జోగు లాంబ గద్వాల జిల్లా పర్యటన సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయం, జిల్లా ఎస్పీ కార్యాలయం, జోగు లాంబ గద్వాల జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన ప్రారంభోత్సవం అనంతరం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ,అధికారుల సహకారం తోనే ఇది సాకారమైందన్నారు. జోగు లాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రూ. 52 కోట్ల వ్యయంతో నిర్మించిన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. 70 ఏళ్లుగా దేశంలో స్థిరపడిన పెద్ద పెద్ద రాష్ట్రాలను సైతం అధిగమించి తెలంగాణ ముందుందని , ముఖ్యంగా తలసరి ఆదాయంలో, తలసరి విద్యుత్ వినియోగంలో, తాగునీరు, ఓడీఎఫ్ లాంటి అనేక రంగాలలో మొదటి స్థానంలో ఉంద న్నారు. తెలంగాణ అనేక రంగాలలో అగ్రగామిగా నిలిచిందని అన్నారు. ప్రత్యేకించి జోగులాంబ గద్వాల జిల్లాలో గట్టు ఎత్తిపోతల పథకం పూర్తి అయితే గద్వాల వజ్రపు తునక అవుతుందని, చేజారిపోయిన ఆర్డీఎస్ తుమ్మిళ్ల పథకం ద్వారా తిరిగి సాధించుకున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో జోగులాంబ గద్వాల జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. పేద ప్రజలు, వృద్ధులు ఇబ్బంది పడకుండా వారందరికీ కంటి చూపును ప్రసాదించాలన్న ఉద్దేశంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.ఇది ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమమన్నారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రం ధాన్యం పండించడంలో దేశంలో ప్రథమ స్థానంలో ఉండేదని, అలాంటిది ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. దేశవ్యాప్తంగా 94 లక్షల ఎకరాలలో ధాన్యం పండిస్తే తెలంగాణలోనే 56.40 లక్షల ఎకరాలలో వరి ధాన్యాన్ని పండించామని వివరించారు. గద్వాలకు మెడికల్ కాలేజీ రాబోతున్నదని ,గద్వాల, నారాయణపేట జిల్లాలో మెడికల్ కళాశాలలు వస్తాయని ఎవరూ ఊహించలేదని, ఇది ఈ ప్రాంత ప్రజలకు వరం లాంటిదని , ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు 5 మెడికల్ కళాశాలలు రావడం సంతోషమని పేర్కొన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పరిశ్రమలు వంటి అనేక రంగాలలో తెలంగాణ ఎన్నో అవార్డులను సాధించిందన్నారు. ముఖ్యంగా ఐటీ రంగంలో రూ.56 వేల కోట్ల ఐటి ఎగుమతులు ఉంటే, ప్రస్తుతం రూ. 2.47 లక్షల కోట్ల ఎగుమతులకు రాష్ట్రం ఎదిగిందని వెల్లడించారు. రాష్ట్రంలో సమాహారంగా, సమ్మి ళిత అభివృద్ధిని సాధిస్తున్నామని, ఈ అభివృద్ధి ఇలాగే కొనసా గించాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరి ంచాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు రూ.1600 కోట్లతో ఐ డీ ఓ సీ లు నిర్మిస్తు న్నామన్నారు. ఇప్పటివరకు 20 ప్రారంభించుకొన్నామని, జోగుళాంబ గద్వాల జిల్లాతో ఇది 21 కి చేరిందన్నారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి మహ మూద్ అలీ, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర డిజీపి అంజనీ కుమార్, రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీ చైర్పర్సన్ సరిత, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ,అలంపూర్ శాసన సభ్యులు డాక్టర్ అబ్ర హం, జడ్చర్ల శాసనసభ్యులు, మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి ,ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి,ఎంఎల్ సి కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, కసిరెడ్డి నారా యణరెడ్డి, కలెక్టర్ వల్లూరుక్రాంతి,అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తే.. భయం దేనికి..? : సీపీఎం జిల్లా కార్యదర్శి





జోగులాంబ గద్వాల : జిల్లాను అభివద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రజా ప్రతినిధులు సీఎం పర్యటన సందర్భంగా ప్రతిపక్షాలకు భయపడి ఎందుకు అరెస్టులు చేస్తున్నారని ప్రశ్నిస్తూ.. పత్రిక ప్రకటన విడుదల చేశారు. సోమవారం సీఎం పర్యటన సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామిని గద్వాల లో సీఐటీయూ జిల్లా కార్యదర్శులను వీవీ నర్సింహా ,బత్తలయ్యా , వీరేష్, సాగర్‌లను గట్టులో.. అల్లంపూర్‌లో వ్యవసాయ కార్మిక సంఘం, దేవదాసు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శులను జీ. రాజు , రైతు సంఘం జిల్లా కార్యదర్శి జికే ఈదన్నను మండల కార్యదర్శి బీ.నర్సింహా మండల కమిటీ సభ్యులు రఫీ ఉండవెల్లి మండలంలో మాజీ సర్పంచ్ సింగరాజు మద్దిలేటి సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లులను అక్రమంగా అరెస్ట్ చేయ డాన్ని సీపీఎం జిల్లా కమిటీగా తీవ్రంగా ఖండించారు. ఇన్ని నిర్బంధాల మధ్య సీఎం పర్యటన అవసరమా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీలను అరెస్టులు చేసి ఏం చెప్ప దలుచుకున్నారని , అభివద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు మరి ఈ అక్రమ నిర్బంధాలు దేనికి సంకేతం అని ప్రశ్నించారు. బావప్రకటన ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగమని, ప్రశ్నించే శక్తులను చెరసాలలో బందించడం దేనికి నిదర్శనం అని అన్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎటువంటి కార్యక్రమాలకు పిలుపు ఇవ్వకున్న సీపీ ఎం ఇతర రాజకీయ పార్టీల నాయకులను అరెస్టు చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. అరెస్టులు, అణిచివేతల ద్వారా ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వదలుచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు ప్రజలు తగు పద్ధతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జిల్లాలో ప్రతిపక్ష పార్టీలు, అఖిలపక్షం, ప్రజాసంఘాలు సూచించిన ప్రజా సమస్యలపై చర్చించి జిల్లా అభివద్ధికి స్పష్టమైన ప్రకటనలు చేయాలని డిమాండ్ చేశారు.

ఉండవల్లి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశే ఖర్‌రావు గద్వాల జిల్లా పర్యటన సందర్భంగా ముందస్తుగా సీపీఎం నాయ కులను నిర్బంధించారు. సోమవారం సీపీఎం కార్యకర్తలు తమ నాయకులు నిర్బంధించడం ప్రభుత్వానికి సిగ్గుచేటని నిరసన వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న పెండింగ్ పనులు పూర్తి చేయాలని తదితర సమస్యను అడ్డుకుంటామని హెచ్చరించడంతో వారిని ముందస్తుగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లాలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ నిరసనలో గడ్డం వెంకట్రాముడు, వెంకటేశ్వర్లు , మద్దిలేటి పాల్గొన్నారు.

గట్టు : సీఎం కేసీఆర్ సోమవారం గద్వాలకు వస్తున్న సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి పోలీసులు కొంతమంది నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గట్టు మండల బీజేపీ అధ్యక్షులు బలిగేర శివారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రాయపురం రాముడు, బీజేవైఎం ఉపాధ్యక్షులు వీరశేఖర్‌గౌడ్,సీపీఎం జిల్లా నాయకులు వీవీ నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వీరేశ్ సాగర్, కార్యదర్శి మల్లంపల్లి బత్తలయ్య తదితరులను పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చని కేసీఆర్ గద్వాలకు ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. తప్పులు మీద తప్పులు చేసి ఆ తప్పులను ఎత్తిచూపే వ్యక్తులను నిర్బంధంలోకి తీసుకోవడం ఈ ప్రభుత్వ పతనానికి పరాకాష్ట అని మండిపడ్డారు.

అలంపూర్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న నేపథ్యంలో సోమవారం సిపిఎం, కాంగ్రెస్, బిఎస్పి నాయకులను అలంపూర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం వల్లే ముఖ్యమంత్రి కేసీఆర్ సభను అడ్డుకుంటారనే భయంతో ముందస్తుగా అరెస్టు చేయించారని విమర్శించారు. చిత్తశుద్ధితో అభివృద్ధి పనులు నిర్వహించి ఉంటే అరెస్ట్ లు ఉండేవి కాదని అన్నారు. తాము ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలనే ఉద్దేశం లేకపోయినా ప్రజాస్వామికంగా తమను అరెస్టు చేశారని విమర్శించారు. ఇప్పటికైనా చిత్తశుద్ధితో జిల్లాను అభివృద్ధి చేయాలని కోరారు. అరెస్టు అయిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాస్, జి.రాజు, ఈదన్న, మండల కార్యదర్శి నరసింహ, బంగారు రఫీ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అడ్డాకుల రాము, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు మహేష్ ఉన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలకు కృషి చేయాలి

- జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ జీ. శ్రీనివాస్

నారాయణపేట టౌన్ : బాల కార్మిక వ్యవస్థను నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఇందులో పిల్లల తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ఉందని జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ జీ. శ్రీనివాస్ అన్నారు. సోమవారం ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా నారాయణపేట మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామ పాఠశాల ఆవరణలో సర్పంచ్ జమునాబాయి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ హాజరై మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ఉందని అన్నారు. తమ పిల్లను పనికి పంపించి వారి బంగారు భవిష్యత్‌ను నాశనం చేయవద్దని సూచించారు. పిల్లలను బడికి పంపాలన్నారు. 14 సంవత్సరంలోపు పిల్లలకు చదువులు చెప్పించేందుకు తల్లిదండ్రులకు భారంగా మారితే కేజీ నుంచి పీజీ వరకు ప్రభుత్వమే ఉచిత విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 14 సంవత్సరంలోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యా అమలు చేయాలని రాజ్యాంగమే తెలుపుతున్నదన్నారు. జిల్లా కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ మూడు లక్షలలోపు ఆదాయ పరిమితి ఉన్న పేదకుటుంబాలకు ఉచిత న్యాయ సలహా అందించబడునని తెలిపారు. చట్టాలపై ప్రజలు ప్రాథమిక అవగాహన పెంపొందించుకోవాలన్నారు.



జిల్లా కార్మిక శాఖ అధికారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ14 సంవత్సరాల లోపు పిల్లలని పనిలో ఉంచుకుంటే చట్టబద్ధమైన చర్యలు, శిక్షలు తప్పవని హెచ్చరించారు. భవన, తదితర నిర్మాణ కార్మికులందరూ విధిగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో పేర్లు నమోదు చేసుకొని గుర్తింపు కార్డులను పొందాలని సూచించారు. భవన, ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా గుర్తుంపు కార్డు పొందిన కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో నారాయణపేట జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నందు నామాజీ అడ్వకేట్, వినోద్ కుమార్ అడ్వకేట్, విలేజ్ సెక్రటరీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్‌ను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలి

ధన్వాడ : ధన్వాడ కాంప్లెక్స్‌ను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్ అన్నారు. సోమవారం నూతన విద్యాసంవత్సరాన్ని పురస్కరించుకుని ధన్వాడ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు రమేష్ నేతృత్వంలో కాంప్లెక్స్ పరిధిలోని 21 పాఠశా లల్లో "వెల్ కం డ్రైవ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ పాఠశాలలో ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానిస్తూ.. ఉపాధ్యాయులు, విద్యార్థులకు పాఠశా లలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయుడు మాట్లాడుతూ కాంప్లెక్స్‌లోని అన్ని పాఠశాల ఉపాధ్యాయుల సమిష్టి కృషితో వినూత్న ఆలోచనలతో పాఠశాలలు, విద్యా ర్థుల సర్వతోముఖాభివృద్ధికి కాంప్లెక్స్ ఉపాధ్యాయులు కృషి చేయడం హర్షణీయమన్నారు.పాఠశాలల అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ.. అందరి సహకారంతో ధన్వాడ కాంప్లెక్స్‌ను మొదటి స్థానంలో నిలిపే ందుకు ఉపాధ్యాయులు తమతమ శక్తి కొలది ప్రయత్నిం చాలని



కోరారు. "వెల్ కం డ్రైవ్" పేరుతో పాఠశాలలకు స్వాగతించడం పట్ల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైలు ప్రమాద బాధితులకు సాయం



నారాయణపేట టౌన్ : ఒడిశా రైలు ప్రమాదంలో గాయపడిన బాధిత కుటుంబాలకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని సంతోషమ్మ ట్రస్ట్ చైర్మన్ డా. జేడీ కరుణాకర్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, మందులను సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్షకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధితులను ఆదుకోవడానికి ముందుకు రావడం హర్షణీయమన్నారు. సాయం అందజేసినందుకు ట్రస్ట్ సభ్యులని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యకాంత్, ట్రస్ట్ కార్యకర్త శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ



ఊట్కూర్ : మండలకేంద్రంలోని సీపీఎస్ పాఠశాలను సోమవారం ఎంఈఓ వెంకటయ్య తనిఖీ చేశారు.అలాగే మండలంలోని మల్లేపల్లి గ్రామంలోని ఎంపీయూపీఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలోని రిజిష్టర్లను తనిఖీ చేశారు. తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నిడుగుర్తిలో బడిబాట ర్యాలీ



ఊట్కూర్ : పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యాశాఖ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలల ఆవశ్యకత తెలిసేలా మండలంలోని నిడుగుర్తి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు అందిస్తున్న సౌకర్యాలు, కల్పిస్తున్న వసతులపై నినాదాలు చేస్తూ వాడవాడలో ప్రచారం నిర్మించారు.ఈ ర్యాలీని సర్పంచ్ యశోదమ్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సౌకర్యాలు, అనుభవం గల ఉపాధ్యాయులచే బోధన కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని కోరారు. విద్యార్థులకు రెండు జతల దుస్తులు, పుస్తకాలతో పాటు నోట్ బుక్స్, వర్క్ బుక్స్, రాగిజావ కూడా త్వరలో అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్గీయ గద్వాల మాజీ ఎమ్మెల్యేకు నివాళి

గట్టు : స్వర్గీయ గద్వాల మాజీ ఎమ్మెల్యే గట్టు భీముని నాలుగో వర్ధంతి సందర్భంగా బలిగెర గ్రామంలో సోమవారం గట్టు భీముని సమాధి వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కన్స్యూమర్ ఫోరమ్ ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగరదొడ్డి వెంకట్రాములు, గట్టు భీముని సతీమణి బూనేశ్వరి, వెంకట్, జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్ గౌడ్, జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంతు నాయుడు కుటుంబరావు సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు రంగు మద్దిలేటి, మ్యాకల తిమప్ప, రాయపురం వీరేష్ ,నాగర్ దొడ్డి కిరణ్, గట్టు హమరేష్, గాజుల హరి, సురేష్, చిట్టిబాబు, శ్రీనివాసులు, మైలాగడ్డ గడ్డ శేఖర్, రంగన్న పాల్గొన్నారు.

